మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
మంగళవారం | 11 | జూలై | 2023 | పేజీలు : 8

## రెండవ ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

ఎమ్మెల్సీ కవితను కోరిన ఎఎన్ఎంల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మమత



7 లో

# ఓటింగ్‌పై విస్తృత ప్రచారానికి సిద్ధం

## జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



కరీంనగర్ బ్యూరో,జులై10( మనంన్యూస్): రానున్న అసెంబ్లి ఎన్నికల దృశ్యా ఓటింగ్ పై ప్రజలకు అవగాహనను కల్పించే దిశగా జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించడానికి జిల్లా అధికారులు సిద్దం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు.సోమవారం వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఈవియం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న అసెంబ్లి ఎన్నికలను సజావుగా నిర్వహించే క్రమంలో జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జూన్ 22 నుండి జూలై 4వ తేది వరకు 12రోజుల పాటు జిల్లాలోని 2873 బ్యాలెట్ యూనిట్ లు, 2227 కంట్రోల్ యూనిట్లకు మరియు 2191 వివి పాట్ లకు ఎఫ్ఎల్సి నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 2807 బియులు, 2222 సియు లు, 2187 వివి పాట్ లు సక్రమంగా ఉండగా మిగిలిన 66 బియులు, 5 సియు లు, 4 వివిపాట్ లు రిజెక్ట్ అవడంతో వాటిని ఎఫ్.ఎల్.సి. అనంతరం గోడౌన్ లోని ప్రత్యేక గదిలో భద్రపరిచి

మిగతా 2లో..

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యానారాయణ



పెద్దపల్లి, జులై10(మనం ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మీనారాయణ, కుమార్‌దీపక్‌లతో కలిసి ప్రజల వద్ద నుండి 46అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు సిఫారస్ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## డబుల్ బెడ్ రూమ్‌ల కోసం మహా ధర్నా



4 లో

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



2 లో

## సిఐని కలిసిన టిఎన్జీఓ నాయకులు



తిమ్మాపూర్, జులై 10 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ సిఐ ఇంద్రసేనారెడ్డిని సోమవారం టీఎన్జీవో జిల్లా అధ్య క్షులు దారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు కార్యావర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, కార్య దర్శులు నాగరాజు, ప్రసాదొడ్డి, పవన్, ఓంప్రకాష్, రామస్వామీ, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కళ



రాజన్న సిరిసిల్ల, జులై 10 (మనం న్యూస్): సిరిసిల్ల పురపాలక సంఘ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ సభ్యులు జాగీరు నేరెళ్ల శైలు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులను పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగారావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆగయ్య, జిల్లా గ్రంధాలయశాఖ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడ్డం నరసయ్య, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, అడ్డగట్ల మురళి, పట్టణ మహిళా అధ్యక్షురాలు బత్తుల వనజ రమేష్, వంకాయల కార్తీక్, సామల శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రాజీవ్‌నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్

### - అనుమానాస్పద వ్యక్తులు కనబడితే సమాచారం అందించాలి

### - గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్



గోదావరిఖని, జులై10 (మనం న్యూస్): అనుమానాస్పద వ్యక్తులు కనిపించి నట్లయితే సమాచారం అందించాలని గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్ అన్నారు. సోమవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పత్రాలు సరిగా లేని 55 ద్విచక్ర వాహనాలు,9 ఆటోలు,ఒక కార్ ను సిజ్ చేశారు.ఈ సందర్భంగా ఏసిపి గిరి ప్రసాద్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యతని అన్నారు.కాలనీ లలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబందించిన పూర్తి సమాచారం తీసుకోవాలని,అద్దె డబ్బులు ఎక్కవ ఇస్తాం అనగానే వివరాలు తెలుసుకోకుండా ఇండ్లను కిరాయికి ఇస్తే అనవసరంగా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, సైబర్ మోసగాళ్ల ఫోన్ కాల్స్ కు, మెసెజ్ లకు, వాట్సాప్ కాల్స్ కు స్పందించవద్దని ఆయన సూచించారు. అనూమానస్పద వ్యక్తులు కనబడ్డా,ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వెంటనే పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.కాలనీలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని,ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ సీఐలు ప్రమోద్ రావు, ప్రసాద్ రావు ,ఎస్ఐలు సమ్మయ్య,స్వామి,వెంకట్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి

కరీంనగర్‌బ్యూరో,జులై10( మనంన్యూస్): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి 229 ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై అర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 229 దరఖాస్తులను స్వీకరించగా అందులో మున్సిపల్ కార్పోరేషన్ కు 30, తహసీల్దార్ కొత్తపల్లి 19, తహసీల్దార్ మానకొండూర్ 15 ఫిర్యాదులురాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 165 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, జీవి శ్యాం ప్రసాద్ లాల్, శిక్షణ జాయింట్ కలెక్టర్ నవీన్ నికోలస్, జడ్పి సిఈఓ ప్రియాంక, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## ఓటింగ్ పై విస్తృత్త ప్రచారానికి సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

గదిని సీల్ చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం నాడు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గదిని తెరిచి, రిజెక్ట్ అయిన వాటిని ఈసిఐఎల్, హైదరాబాద్‌కు తరలించడం జరిగిందని అయన తెలిపారు. జిల్లాలో ప్రశాంతవాతావరణంలో ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ పై ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా జిల్లాలోని కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గాలలోని రిటర్నింగ్ అధికారులతో పాటు కలెక్టర్ కార్యాలయంలో మరియు మొబైల్ వాహనాల ద్వారా ఈవియం ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా జిల్లాలో ప్రజలకు ఓటింగ్ పై పూర్తి అవగాహనను కల్పించడంతో పాటు ఈసారి జరిగనున్న ఎన్నికలలో ఓటింగ్ పర్సంటేజిని పెంచేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గోలి అనీల్ కుమార్, సిపిఐ(యం) పార్టీ ప్రతినిధి యం. వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహనచారి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎస్. శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిది వినిత్ లు, తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గోన్నారు.

# బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ

### కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

### అస్లాంపై ఇంత నిర్భందమా...

### మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ధ్వజం



పెద్దపల్లి, జులై10 (మనం ప్రతినిధి): పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రాక్షస పాలనకు చమరగీతం పాడాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ధ్వజమెత్తారు. సోమవారం పట్టణంలోని ఎంబీ గార్డెన్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణవేన సురేష్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహ్మద్ అస్లాం, ఆయన అనుచరులు భారీగానే కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాకప్పీ మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా అస్లాం మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, మైనార్టీ ప్రజలు ఆకలితోనైనా భరిస్తారని, ఆత్మగౌరవం చంపుకొని ఉండరని ఆవేదన చెందారు. మైనార్టీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన అధికార పార్టీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముస్లీంలను అనగదొక్కుతూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పాలనలో నియోజకవర్గంలోని మైనార్టీలకు ఒరిగిందేమిలేదని ఆరోపించారు. దాసరి పాలనకు చమరగీతం పాడే సమయం అసన్నమైందన్నారు. ముస్లీం ప్రజలు మాజీ ఎమ్మెల్యే విజయరమణారావుకు అండగా ఉండి రాబోయే ఎన్నికల్లో గెలిపించుకతీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అస్లాంపై పోలీసులతో ఇంత నిర్భందమా అని మండిపడ్డారు. పోలీసులను అడ్డంపెట్టుకొని ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజలు బుద్దిచెబుతారని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి నియంత పాలనను వ్యతిరేకిస్తూ భారీగా కాంగ్రెస్‌లో చేరారని అన్నారు. మైనార్టీల కుల వృత్తులకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ హాయంలో రుణాలు అందజేసి నిరుపేద ముస్లీంలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చందపల్లి గ్రామంలో 340మంది నిరుపేదలకు ఇల్ల పట్టాలు పంపిణీ చేస్తే అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి వారి పట్టాలను రద్దుచేసి డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇస్తానని మాయమాటలు చెప్పి మొండి చూపిన ఘనత ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికే చెందుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో నిత్యవసర వస్తువులు, ఆర్టీసీ, విద్యుత్ చార్జీల ధరలు పెంచారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ ఎక్కడ కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లీంలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండా మైనార్టీలను మెసం చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మైనార్టీలకు పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతామని, ముస్లీంలకు కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే 500లకే గ్యాస్, మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలోభూషనవేణ సురేష్‌గౌడ్, గోపగాని సారయ్యగౌడ్, మినుపాల ప్రకాష్‌రావు, నూగిల్ల మల్లయ్య,ఎస్కే అక్బర్ అలీ,సయ్యద్ మస్తర్, ఎండీ సర్వర్‌పాషా, కడార్ల శ్రీనివాస్, సంపత్, దొడ్డుపల్లి జగదీష్, శ్రీనివాస్, తాడూరి శ్రీమాన్, బండ శ్రీనివాస్, ఎండీ మస్రత్,ఎండి ఫాసి,కాజా,మేరోజ్, సాజిద్, ఎండి నదీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించండి

### జిల్లా అదనపు కలెక్టర్లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్

రాజన్న సిరిసిల్ల, జులై 10, (మనం న్యూస్): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి. సత్య ప్రసాద్, ఎన్. ఖీమ్యా నాయక్ లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి సమస్యలపై 14,మున్సిపల్ 8, ఇతర శాఖలు కలిపి మొత్తం60 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ లు ప్రజల నుంచి స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజే యాలన్నారు.ఈ




కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్వో శ్రీనివాస్, వేములవాడ ఆర్డిఓ పవన్ కుమార్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలి



తిమ్మాపూర్, జూలై10(మనం న్యూస్): గ్రామాల్లోని అర్హులైనవారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి గొర్రెల పెంపక దారుల సహాకార సంఘ సభ్యులకు సూచించారు. సోమవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం కార్యవర్గాన్ని, సభ్యులను మండల బిజెపి పక్షాన శాలువాలతో సన్మానం చేసి, మిఠాయిల తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం అంకిత బావంతో పనిచేసి ఆదర్శంగా నిలవా లని, సంఘ అభివృద్ధి కి సంబందించి గానీ, ప్రభుత్వ పథకాలలో నిర్లక్ష్యంకు గురైనప్పుడు గానీ పార్టీ పక్షాన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని సంఘ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు తమ్మనబోయిన ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన మల్లేశం యాదవ్, డైరెక్టర్లు బొడ్డు అశోక్ యాదవ్, తమ్మనబోయిన మోహన్ యాదవ్, కాల్వ సంపత్ యాదవ్, తమ్మనవేణి రాజు యాదవ్, బైకనీ పద్మ, సంఘం పెద్దలు తమ్మనవేణి రాజమల్లు, తమ్మనవేని రాజు, దాడి మొండయ్య, పాలవేని ఓదెలు, తమ్మనవేణి శ్రీనివాస్, కొమ్మ గట్టయ్య, తమ్మనవేణి కుమార్, తమ్మనవేణి సంపత్, తమ్మనవేణి మహేష్,కొమ్మ కుమార్, ఆవుల రాజు, శ్రీనివాస్, తమ్మనవేణి రమేష్, భరత్,అజయ్ బిజెపి నాయకులు దుర్శెట్టి రమేష్,పుట్ట ఓంకార్,గాజుల అజయ్,శాబోలు గణేష్,బొడ్డు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభకు తరలిన నాయకులు



చిగురుమామిడి, జులై 10 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెవిన్యూ గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన ధర్మసమాజ్ పార్టీ మొదటి ఆవిర్భావ సభకు చిగురుమామిడి మండలం నుంచి నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా మొదట ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు తాళ్ల నరేష్ మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ రాజ్యస్థాపన కోసమే డాక్టర్ విషారాదన్ మహరాజ్ నాయకత్వంలో ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్, కాన్షీరాం పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ సభ్యులు జిల్లేల సురేష్ , తిప్పారపు రమేష్ మొలుగురు భూపతి జిల్లేల నవీన్, కోంకట హరీశ్, రాజేందర్, రాజు కుమార్, శంకర్,మల్లయ్య, బాలయ్య పాల్గొన్నారు.



## పేదవారికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని,జులై10 (మనం న్యూస్): పేదలు,అనార్దులకు సేవ చేయడం వారికి చెయూతనందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.జ్యోతి గాంధీ రెండవ వర్ధంతి సందర్భంగా సోమవారం ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు బ్యాగులు,పుస్తకాలను ఎమ్మెల్యే చందర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. జ్యోతి గాంధీ వర్ధంతి సందర్భంగా పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందించడం అభినందనీయమని అన్నారు. సమాజానికి స్ఫూర్తినిచ్చే విధంగా సేవ కార్యక్రమాలు చెస్తున్న జ్యోతి గాంధీ పౌండేషన్ వ్యవస్థపాకులు దయానంద్ గాంధీని ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో కాసిపెట లింగయ్య,కుమ్మరి శ్రీనివాస్,జనగామ కవితా సరోజిని,తానిపర్తి విజయలక్ష్మి,వంగ శ్రీనివాస్ గౌడ్,డాక్టర్ లక్ష్మివాణి,సునిత,సంతోష రెడ్డి,మద్దసాని సంధ్యా రెడ్డి,లక్ష్మన్,జాకబ్,బక్కం శ్రీనివాస్,దామోర శంకర్,నడిపెల్లి మురళీధర్ రావు, తానిపర్తి గోపాలరావు,పీచర శ్రీనివాస్,సాగి సంతోష్ రావు,నీలం బిక్షపతి,ముక్కెర రాజేశం తదితరులు పాల్గొన్నారు

### జిల్లా కేంద్ర గ్రంథాలయంను సందర్శించిన

## గ్రంథాలయాల సంస్థ డైరెక్టర్



కరీంనగర్ ,జులై10( మనంన్యూస్) స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ శ్రీనివాసా చారి సోమవారం సందర్శించారు.రాష్ట్రంలోనే ఎక్కడా లేని విందంగా ఉచిత భోజనం అందిస్తూ , 24 గంటలు గ్రంథాలయాన్ని నడిపిస్తున్న కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ , సిబ్బందిని అభినందించారు. నూతనంగా నిర్మించిన తాత్కాలిక కేంద్ర గ్రంథాలయ భవనాన్ని పరిశీలించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించబోయే స్మార్ట్ సిటీ గ్రంథాలయ భవనాన్ని గురుంచి అన్ని విషయాలను అడిగి తెలుసుకుని తొందరగా భవన నిర్మాణం అయ్యేలా చూడాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , కార్యదర్శి ఏ సరిత , సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ సీజ్



రాజన్న సిరిసిల్ల, జులై 10, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల అగ్రహారం గుట్ట ప్రాంతం నుండి సోమవారం అక్రమంగా మట్టి తరలిస్తున్న జీజే06జెడ్ జెడ్ 7332 టిప్పర్ వాహనాన్ని మైనింగ్ ఏడీ సైదులు పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా మైనింగ్ ఏడీ సైదులు మాట్లాడుతూ అక్రమంగా మట్టి మట్టి తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీ చేపట్టి, సంబంధిత టిప్పర్ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. టిప్పర్ ను వేములవాడ బస్ డిపో కు తరలించినట్లు తెలిపారు.జిల్లాలో అక్రమంగా మట్టి తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడీ సైదులు స్పష్టం చేశారు.

### కారుపకాల సతీస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



రామగిరి,జూలై 10 మనం న్యూస్ ః రామగిరి మండలం లొంకకేసరం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు కారుపకాల శ్రీనివాస్,సిద్దార్థ ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించగా సోమవారం వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ వారి వెంట బిజేపి ఐటీ,సోషల్ మీడియా మంథని అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ తోట్ల రాజు,బొంకురి తిరుపతి,కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోట
13

# డబుల్ బెడ్ రూమ్‌ల కోసం మహా ధర్నా



కరీంనగర్ కలెక్టరేట్, జులై 10 (మనం న్యూస్): ఇల్లు లేని వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని పేర్కొంటూ కరీంనగర్ కలెక్టరేట్ ముందు డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి కన్వీనర్, బిజెపి జాతీయ నాయకులు పొల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ పొందటం అనేది ఇల్లు లేని వారి హక్కు అన్నారు. దీన్ని కెసిఆర్ గానీ, టిఆర్ఎస్ నాయకులను గానీ అడ్డుకోవడం సరైందికాదన్నారు. డబుల్ బెడ్ రూంల సాధన కోసం మహా ధర్నాలో పాల్గొనేందుకు వచ్చే ప్రజలను ఆయా ప్రాంతాల్లోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అడ్డుకున్నప్పటికీ, అనేక మంది తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు అడ్డుకునే యత్నాలు చేశారని, పోలీసులు కూడా అనుమతిని ఇవ్వకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా నిరసించారు. డబుల్ బెడ్ రూమ్‌లను సాధించేవరకు పోరాట సమితి విశ్రమించబోదని, కెసిఆర్ తక్షణమే ఇల్లు లేని వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోక తప్పదని హెచ్చరించారు. మహాధర్నా అనంతరం పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకపోయే ప్రయత్నం చేయగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కలెక్టర్ వద్ద తమ గోడును విన్నవించుకోవడానికి ఇల్లు లేని వారు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి డిమాండ్ మేరకు జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కలెక్టర్ కార్యాలయ గేటు ముందుకు వచ్చి దరఖాస్తుదారుల నుండి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నబోయిన ఓదెలు, లింగంపల్లి శంకర్, బేతి మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భాషవేణి మల్లేశం, దుర్గం మారుతి, అమర్నాథ్, గడ్డం నాగరాజు, మొలుగురి కిషోర్, కల్లపెల్లి అశోక్, సోన్నాకుల శ్రీనివాస్, బాషబోయిన ప్రదీప్, కామారపు నరహరస్వామి, నగునూరి శంకర్, ఇంద్రారెడ్డి, పొన్నగంటి శంకర్, సుజాత రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రజలు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# రేనే హాస్పిటల్‌లో ఇప్పుడు చిన్న పిల్లల గుండె చికిత్సలు



కరీంనగర్, జులై 10 (మనం న్యూస్): చిన్నపిల్లలు పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు కంజినైటల్ హార్ట్ డిసీజెస్ లకు మొట్టమొదటి సారిగా ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరిగింది. గతంలో కూడా కేవలం 1 . 75 కేజీల చిన్న పాపకు కూడా ఇలాంటి ఆపరేషన్ చేయడం జరిగింది. ఇంతకాలం ఇటువం టి గుండె సమస్యలకు కేవలం హైదరాబాదులో మాత్రమే చికిత్స లభించేది. కానీ ఇప్పుడు మన కరీంన గర్ వాస్తవ్యులు డాక్టర్ రాజా విజయేందర్ రెడ్డి చిన్నపిల్లల గుండె సమస్యలు నిపుణుల ఆధ్వర్యంలో రెనే హాస్పిటల్లో పూర్తిస్థాయి గుండెకు సంబంధించిన ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా నిర్వహించబడతాయి. ఇలాంటి చిన్నపిల్లల గుండె సమస్యతో పెద్దపల్లి కి చెందిన జోయా అంజుమ్ అనే 9 సంవత్సరాల పేషంటు రెనేహాస్పిటల్ ని సంప్రదించగా వారికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పూర్తిస్థాయిలో ఉచితంగా శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి నేడు డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ శస్త్ర చికిత్సలో డా. రాజా విజయేందర్ రెడ్డి చిన్నపిల్లల గుండె వైద్య నిపుణులు, డా. దినకర్ తాటిమట్ల, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డా.యూసఫ్ మహమ్మద్ రఫీ, కార్డియో థోరాసిక్ సర్జన్, , డాక్టర్ దామోదర్ రెడ్డి, అనస్థీషియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ ఇలాంటి చిన్నపిల్లల గుండె సమస్యలతో పాటు పెద్దవారి వరకు ఎటువంటి గుండె సమస్యలకైనా పూర్తి స్థాయి వైద్య చికిత్సలు ఇప్పుడు రెనే హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయి అని, ఉత్తర తెలంగాణా ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సౌకర్యం కూడా కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. రవి మల్లారెడ్డి హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని

# బిసి సంక్షేమ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన



కరీంనగర్ కలెక్టరేట్, జులై 10 (మనం న్యూస్): స్థానిక సప్తగిరి కాలనీలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, విద్యార్థులు చదువులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ బిసి సంక్షేమ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, నర్సింగోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం విద్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలోనే అనేక సమస్యలు విలయతాండవం చేస్తుంటే, మండలాల్లోని విద్యాలయాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. విద్యాలయాల్లో విద్యార్థులు కనీస వసతులు కరవైనా, పట్టించుకునే నాథుడే లేకుండా పోయారన్నారు. కనీసం తాగు నీటిని కూడా సరిగా అందించలేని దుస్థితిలో విద్యాలయాలుంటే, ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని కోరిన విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలుపుకొని విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి పయ్యావుల మహేష్,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్,యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్,యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, ప్రవీణ్ కుమార్ మైనార్టీ సెల్ నాయకులు అమ్జాద్,మునావర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విహారయాత్రలకు వెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



దర్మపురి,జూలై 10 మనం న్యూస్ : మండల ప్రజలు విహారయాత్ర లకు, వేరే గ్రామాలకు వెళ్లినప్పుడు ఇండ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లే సమయంలో తప్పకుండా పోలీసులకు సమాచంర ఇవ్వగలరు. దొంగతనాలు నివారించేదుకు ముందస్తు చర్యలో భాగంగా తాళం వేసినట్లు సమాచారం ఇస్తే అట్టి ఏరియాలో పోలీసులు గస్తీ నిర్వహించి ఎలాఒంటి సంఘటనలు జరకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఇట్టి విషయం గమనించి ముందుగా సమాచారం ఇవ్వగలరని ధర్మపురి ఎస్సై పి.దత్తాత్రే ఒక ప్రకటనలో తెలిపారు.

# సదయ్యా గౌడ్‌కి సర్దార్ వల్లభాయి పటేల్ జాతీయ అవార్డు

సుల్తానాబాద్,జూలై 10 మనం న్యూస్ : ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాల నుండి చేస్తున్న సేవాకార్యక్రమాలను గాను,కరోనా విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో మదర్‌ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ వారి ఆధ్వర్యంలో మదర్ ఇండియా జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇండియా చీఫ్ దాసరి స్వప్న మహేష్,తెలంగాణ చీఫ్ పి.సునీత,బి.జయలక్ష్మీ,ఆంధ్రప్రదేశ్ చీఫ్ పచ్చల సురేష్‌బాబు చేతుల మీదుగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్యగౌడ్ కి సర్దార్ వల్లభాయి పటేల్ జాతీయ అవార్డు -2023,సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్యగౌడ్ మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో చేసిన సేవలను,గత 19 సంంత్సరాల నుండి చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసిన మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## మాల మహానాడు గ్రామ కమిటీ ఎన్నిక



మంథని,జూలై 10 మనం న్యూస్ : మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని మాల మహానాడు కమిటీ భావన్ ఆవరణంలో మండల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో సూరయ్యపల్లి గ్రామశాఖ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జంజర్ల మల్లేష్ ,గౌరవ అధ్యక్షులుగా వెంకట్,పోషంలు ఎన్నికయ్యారు.వారికి జాతీయ మహానాడు కార్యవర్గం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగస్తులను పర్మినెంట్ ఉద్యోగస్తులుగా చేస్తాం

### దాసరి ఉష బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి

సుల్తానాబాద్,జూలై 10 మనం న్యూస్ : సుల్తానాబాద్ పట్టణం మార్కెట్ రోడ్‌లోని హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక నిర్వహించి 6,7 వ వార్డ్ లో 20వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష హాజరై ప్రతి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ,సుల్తానాబాద్ పట్టణంలో కనీసం పనిచేసుకుందామన్న కూలీ లేని పరిస్థితి ఉందని మహిళలు గోదాములలో హమాలీలుగా






పనిచేస్తున్నారని,రానున్న బహుజన రాజ్యంలో మహిళలకు ఇంట్లోనే ఉండి పనిచేసుకునే విధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ,గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. యువకులకు ,రైతులు ,కూలీలు, నిరుద్యోగులు జీవితాలు బాగుపడాలంటే కేవలం ఏనుగు గుర్తు మాత్రమేనని,విద్య,వైద్యం,ఉద్యోగం,ఇల్లు,భూమి,రేషన్,పెన్షన్,నీళ్లు,డ్రైనేజీ,రోడ్లు లభిస్తాయని,బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మన జీవితాల్లో మార్పు కోసం అత్యున్నతమైన ఉద్యోగానికి రాజీనామా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి కందికంటి విజయ్,రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్,రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య,జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్‌పటేల్,అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆమదాల అరుణ,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్,మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్,నాయకులు కుమ్మరి కుంట రవికుమార్,సిపెల్లి కొమురయ్య,కొర్రె కిరణ్,బిఎఫ్ జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్,స్థానికులు ప్రదీప్,బివిఫ్ టీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేడె మృతి



మంథని,జూలై 10 మనం న్యూస్ : మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామానికి సుంకరి రమేష్ అనే వ్యక్తి గేదె గత ఐదు రోజుల నుండి గేదె ఇంటికి రాలేదని గేదె కోసమని వెళ్లి తిరిగి చూడగా మానేరు ఒడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫారం వైర్లు తగిలి విద్యుత్ షాక్ తో గేదె అక్కడికక్కడే మృతి చెంది ఎముకలు కనబడేలా బాడీ కుల్లడం అయిపోయిందని బాధితుడు సుంకరి రమేష్ పేర్కొన్నారు. గేదె విలువ సుమారు 50 వేలు ఉంటుందని ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా చూడాలని బాధితుడు అధికారులను కోరారు.

## 18 గొర్రెల యూనిట్ల మంజూరు పంపిణీ ప్రారంభం

### రత్నాపూర్‌లో యాదవులకు గొర్రెలు అందజేత

రామగిరి,జూలై 10 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన గొర్రెల పంపిణీ సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుతో పాటు ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్,మండల పశువైద్యాధికారి యారవ,దుర్గాప్రసాద్ లబ్ధిదారులకు గొర్రెలు అందజేశారు. గతంలో రత్నాపూర్ లో మొదటి ఫేస్ కింద 55 యూనిట్ల గొర్రెలను అందజేయడం జరిగింది. రెండవ విడతలో 72 మంది లబ్ధిదారులు ఉండగా 43 మంది లబ్దిదారులు రూ.43,750 చొప్పున డీడీలు చెల్లించారు. దీనిలో ప్రభుత్వం రూ.1,31,250 లు సబ్సిడీ క్రింద చెల్లించింది. దీనిలో ఒక్కొక్క లబ్ధిదారునికి 20 గొర్రెలు,1 పొట్టేలును అందించడం జరిగింది. లబ్ధిదారులు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుండి వీటిని కొనుగోలు చేసుకుని వచ్చారు. లబ్ధిదారులు ఉడుత,భూమయ్య,మెరుగు ఐలయ్య,మెడగొండ లక్ష్మయ్య,మేడగోడ రమేష్,ఉడుత ఎల్లయ్య, జక్కుల చందన్‌కుమార్,ఈర్ల పోషాలు,మండలి శ్రీనివాస్,ఈరవేన శ్రీనివాస్,ఈరవేన అనిల్ కుమార్,గంగుల పోషలు,కనవేన కొమురయ్యలకు గొర్రెలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య,రామగిరి యాదవ్ సంఘం అధ్యక్షులు బుద్ధుల తిరుపతియాదవ్,వార్డ్ మెంబర్ కొవ్వూరి సురేష్,అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్‌రావు,జక్కుల రాజయ్య,చందుపట్ల ప్రతాప్‌రెడ్డి,మేకల వెంకటేష్, సందవేన కుమార్,కనవేన సదానందం,మేకల ఓదెలు,దాసరి మల్లీ,



సింగరవేన రవి,మండల శ్రీనివాస్,ఒర్రే శ్రీనివాస్,బెజ్జాల సంజీవ్,దాసరి గణేష్,పానుగంటి ప్రశాంత్,బండి అంకయ్య,జక్కుల రవికుమార్,మేడ గొండ చిన్న మహేష్,మెడగొండ మధుకర్,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్,వెటర్నరీ అసిస్టెంట్ అత్తే మల్లికార్జున్,గోపాల మిత్ర జక్కుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై గుంతలను పూడ్చిన ధర్మపురి ఎస్సై పి.దత్తాత్రే



ధర్మపురి,జూలై 10 మనం న్యూస్ : పోలీసులు కేసులను చేయించడమే కాకుండా వాహన చోదకులు వాహనాలు ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సరికొత్త ఆలోచనలతో ధర్మపురి ఎస్సై పి.దత్తాత్రి బుద్దేశిపల్లె ప్రజా సహకారంలతో సోమవారం రోజున తాత్కాలికగా గుంతలను పూడ్చివేశారు. అనంతరం ఎస్సై పి.దత్తాత్రి మాట్లాడుతూ ధర్మపురి నుంచి జగిత్యాలకు వెళ్లే వాహన చోదకులు రోడ్డు గుంతలు పడడంతో ఎంతోమంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని సిమెంట్ కాంక్రీట్ వేసి గుంతలు పూర్తి ప్రమాదాలు అరికట్టేందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులను అభినందించారు.

## ధర్మపురిలో లూయిస్ డాగురే వర్ధంతి

ధర్మపురి,జూలై 10 మనం న్యూస్ : మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్వెస్ మాండే డాగురే వర్ధంతి సోమ వారం నిర్వహించారు. డాగురే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ డాగురే సృష్టించిన కెమెర ప్రపంచ ఫోటోగ్రాఫర్లకు జీవనాధారం అయినదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్తపెల్లి కిషన్,ప్రధాన కార్యదర్శి వడ్లూరి రవీందర్,ఉపాధ్యక్షుడు గంధం ధర్మయ్య, క్యాషియర్ భూపతి మల్లేశం,గౌరవాధ్యక్షుడు ఉయ్యాల శ్రీనివాస్,ముఖ్య సలహా దారు ఉత్తెం పెద్దన్న,జగిత్యాల జిల్లా సంఘం నాయ కులు తోట రవీందర్,వంగల రవీందర్,ధర్మపురి మండల సంఘం కార్యవర్గ సభ్యులు మిక్సింగ్ సెంటర్ రాజేష్,గంధం లక్ష్మణ్,గంధం తిరుపతి,అన్నవేని మహేష్,సుమన్ పాల్గొన్నారు.



## పవన్ పై నోరు జారితే ఊరుకోం

### మంథని పోలీస్ స్టేషన్లో జనసేన నేతలు ఫిర్యాదు




మంథని,జూలై 10 మనం న్యూస్ : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన మంథని నియోజకవర్గ ఇన్చార్జి రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల జనసేన నేతలు ఫిర్యాదులు చేశారు. అందులో భాగంగానే మంథని పోలీస్ స్టేషన్లో సోమవారం రమేష్ ఆధ్వర్యంలో జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, శ్రావణ్, మహేష్, దామోదర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ వికలాంగుల పక్షాన అదనపు కలెక్టర్‌ను కలిసిన రోహిత్‌రావు



కొత్తపల్లి, జులై 10 (మనం న్యూస్): కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు దీకొండ పోచమ్మ, రామస్వామి దంపతులకు రావాల్సిన వికలాంగుల పెన్షన్ గత కొంత కాలంగా నిలిపివేయడంతో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్‌రావును ఆశ్రయించారు. దీనికి స్పందించిన ఆయన వారిని వెంటబెట్టుకుని కలెక్టరేట్‌లో నిర్వహిస్తోన్న ప్రజావాణి కార్యక్రమ వేదికలో ఉన్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రోహిత్‌రావు మాట్లాడుతూ వృద్ధ వికలాంగ దంపతుల బాధను అదనపు కలెక్టర్‌తో పాటు మిగతా అధికారులకు తెలిసేలా వివరించారు. వికలాంగుల పట్ల సానుభూతిని చూపించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కిసాన్ కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షులు కామిరెడ్డి రామిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, కొత్తపెల్లి మండల శాఖ నాయకులు పంజాల స్వామి గౌడ్, చర్ల బూత్కూరు గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు బుర్ర స్వామి గౌడ్, దుర్షెడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, అమీర్,వడ్డేపల్లి విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో చేరిన బీఎస్పీ నాయకులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సునీల్‌రెడ్డి

మంథని,జూలై 10 మనం న్యూస్ : మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన బహుజన సమాజ్‌పార్టీ మాజీ మంథని మండలా అధ్యక్షులు బూడిద మల్లేష్ తన అనుచరులతో బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా బూడిద మల్లేష మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ సంక్షేమ పథకాలకి ఆకర్షితుడినై రానున్న ఎన్నికలలో సునీల్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. మంథని నియోజకవర్గంలో అధికార పార్టీ,ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రజాసమస్యలపై నిర్లక్షంగా వ్యవహరించి ప్రజా సమస్యలను గాలికి వదిలివేశారని అన్నారు. మంథనిలో నిరుద్యోగం,అవినీతి,అసమర్ధత పాలన రోజు రోజుకి పెరిగిపోతుందని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో చంద్రుపట్ల సునీల్‌రెడ్డితో మాత్రమే అభివృద్ధి సాధ్యమనినమ్మి వారి సమక్షంలో బిజేపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లి నియోజకవర్గ కన్వీనర్ మల్క మోహన్‌రావు,కో కన్వీనర్ నాంపల్లి రమేష్,బిజెపి మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్,పట్టణా అధ్యక్షులు బూడిద



తిరుపతి,సీనియర్ నాయకులు కొరబోయిన మల్లికార్జునపటేల్,కొండాపాక సత్యప్రకాష్,బోగోజు శ్రీనివాస్,ఎడ్ల సదశివ,ఎడ్ల సాగర్,చీదురాల మధుకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి




కరీంనగర్ కలెక్టరేట్, జులై 10 (మనం న్యూస్): విద్యారంగాన్ని విస్మరిస్తున్న కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 12న నిర్వహించే పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక తెలంగాణ చౌక్ లో వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ

### వామపక్ష విద్యార్థి సంఘాలు... ప్లకార్డులతో నిరసన

అరికట్టాలని, ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్. చేస్తూ ప్లకార్డ్ లతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం పట్ల ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నదని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టడం లో విద్యాశాఖ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అడ్మిషన్ ఫీజు,స్కూల్ ఫీజుల పేరిట లక్షలాది రూపాయల వసూలు కాకుండా స్కూల్స్ లోనే బుక్స్ , యూనిఫామ్ అమ్ముతూ విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 12వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న పాఠశాలలు జూనియర్ కళాశాలల బంద్ విజయవంతానికి విద్యార్థులు, తల్లితండ్రులు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ,పి డి ఎస్ యు అధ్యక్షులు రత్నం రమేష్, రాణా ప్రతాప్ ,కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాపు వెంకటేష్, ఏ ఐ ఎస్ బి రాష్ట్ర నాయకుడు అతికం రాజశేఖర్ ,తదితర వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు చెల్లించేదాకా సమ్మెను కొనసాగిస్తాం

### ప్రభుత్వం జోక్యం చేసుకోకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం

### ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ హెచ్చరిక

సుల్తానాబాద్,జూలై 10 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు పెండింగ్ బిల్లులు ప్రతి నెల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం వంట కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి సమ్మె కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా సుల్తానాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సమ్మె నిరసన దీక్ష కార్యక్రమాన్ని కడారి సునీల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తీసుకొచ్చి వారికి కనీస వేతనాలు అమలు అయ్యే విధంగా చూస్తాం అని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను పట్టించుకోకపోవడం విచిత్రంగా వింతగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల బిల్లులు రాక పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించకపోవడంతో పిల్లలకు ప్రభుత్వ మెన్ ప్రకారం వంట సామాగ్రి తేవాలని అంటే వంట కార్మికులు అప్పుల మీద అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా చూస్తూ సమ్మెకు దార ఇతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం తీసుకొని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ప్రకటించి,ప్రతినెలా ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు అందించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.




లేనిపక్షంలో సోమవారం నుంచి చేపట్టిన సమ్మె రాష్ట్రవ్యాప్తంగా ఉధృత రూపం దాల్చుతుందని హెచ్చరించారు. ఈ సమ్మెకు పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట ఓదెల రమేష్,సుల్తానాబాద మండల అధ్యక్షురాలు టి.లావణ్య,జి.రత్నమాల,ప్రధాన కార్యదర్శి కోశాధికారి జి.లీలావతి, ఏ.నరేష్,లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్

## 38.06 గ్రాముల బంగారం, 8 తులాల వెండి స్వాధీనం

రాజన్న సిరిసిల్ల, జులై 10, (మనం న్యూస్): వృద్ధ మహిళాలే లక్ష్యంగా వారి ఆలోచన విధానాలను పక్కదోవ పట్టిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న మహిళ ను అరెస్ట్ చేసిన పోలీసులు, ఆమె వద్ద నుండి రెండు కేసులకు సంబంధించి 38.06 గ్రాముల బంగారం, ఎనిమిది తులాల వెండి స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ ఉపేందర్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ ఉపేందర్ మాట్లాడుతూ ముస్తాబాద్ ఎస్ఐ సిబ్బందితో బస్టాండ్ వద్ద సోమవారం వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన గంభీరావు పేట గ్రామానికి చెందిన పాటి సునీతను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఆమెను విచారించగా నేరం అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఒంటరిగా ఉన్న వృద్దులే లక్ష్యంగా చేసుకొని, వారి వద్ద బంగారు ఆభరణాలను






నిందితురాలు దొంగతనం చేస్తుందని పేర్కొన్నారు. కాగా నిందితురాలు మే 9న నామాపూర్ గ్రామానికి చెందిన జంగిటి బాలవ్వ వద్దకు వెళ్లి ఆమెకు కళ్ళు తాగించి ఆమె మెడలో నుండి బంగారు గుండ్లు, పడిగెలు, వెండి గాజులు ఎత్తుక వెళ్లడం జరిగిందని తెలిపారు. జులై 3న పోత్గల్ గ్రామానికి చెందిన మర్రిపల్లి నర్సవ్వ ఫించన్ పైసల కోసం ముస్తాబాద్ బ్యాంక్ కి రాగా ఆమెకు మాయ మాటలు చెప్పి, కళ్ళు తాగించి, ఆమె మెడలోంచి బంగారు చైన్ ను ఎత్తుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ రెండు కేసులలో పాటి సునీతను ముస్తాబద్ పోలీసులు ముస్తాబద్ మండలంలోని బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఉపేందర్ వెల్లడించారు. ఈ రెండు కేసుల ఛేదనలో కీలకంగా వ్యవహరించిన చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్, కుమార్, దామోదర్, వెంకటేష్ లను సిఐ అభినందించారు. ఈ సమావేశంలో ముస్తాబద్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది, చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ పాల్గొన్నారు.

### సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తున్నటువంటి

# కార్మికుల యొక్క సమస్యల పరిష్కరించాలి

## కనీస వేతనాలు కాగితానికి పరిమితమై నేటికీ అమలుకు నోటుకోని పరిస్థితి



రామగిరి,జూలై 10 మనం న్యూస్ ః ఆర్జీ-3 సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు అతి తక్కువ 300 రూపాయలతో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ కార్మికులు సకాలంలో వేతనాలు అందని పరిస్థితి ఆర్జీ-3 లో సుమారు 230 ఎకరాల్లో సోలార్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టే టెండరు సెంట్రల్ గవర్నమెంట్ అండర్ టేకింగ్ ఉన్నటువంటి బిహెచ్ఇఎల్ కంపెనీకి పదిసంవత్సరాలు నిర్మాణం మెయింటెనెన్స్ కింద టెండర్ ఇవ్వడం జరిగింది. ఇదే అదునుగా ఇందులో పనిచేస్తున్న ఎలక్ట్రిషన్ గ్రాస్ కటింగ్ ప్లేట్ క్లీనింగ్ సెక్యూరిటీ గార్డ్ తదితర కార్మికులు పనిచేస్తుంటారు. కానీ టెండర్ ఇచ్చిన సింగరేణి గవర్నమెంట్ కంపెనీ టెండర్ తీసుకున్న బిహెచ్ఎల్ గవర్నమెంట్ కంపెనీ ఈ రెండు ఉండి కూడా ఒక ప్రైవేటు కాంట్రాక్టు లెక్క ఎక్కడ రాష్ట్రంలో లేని విధంగా సెక్యూరిటీ గార్డలకు 30 రోజుల పనిదినాలు రోజుకు 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తారు. ఇట్టి వేతనాలు రెండు నెలలకు ఒకసారి వస్తాయి. కాంట్రాక్టు బిల్లులు ఐదేళ్లకోసారి ఇస్తారు.

కానీ సింగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి సోలార్ ప్లాంట్ కార్మికుల సమస్యల మీద ఐఎఫ్టియు ప్రిన్సిపల్ ఎంప్లాయ్‌గా సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి తీసుకువస్తే సింగరేణి సోలార్ జిఎం తేదీ 12 మే 2021 న కనీస వేతనాలు అమలుచేయాలని సింగరేణి సోలార్ ప్లాంట్లు ఉన్న ఏరియా జిఎం లకు సంబంధిత అధికారులకు సర్కులర్ జారీ చేయడం జరిగింది.కానీ కాగితానికి పరిమితమై నేటికి అమలు నోచుకోని పరిస్థితి ఈ రెండు సంస్థలు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కనుసనల్లో నడుస్తున్నటువంటి సంస్థలు ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు మాత్రం కనీస వేతనాలు బోనస్ లీవులు పండుగ సెలవులు ఉద్యోగ భద్రత లాంటివి కల్పించకుండా ఈ కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారు. ఇట్టి విషయాన్ని ప్రశ్నిస్తే కార్మికులను ఏదో వంకపేరా ఉద్యోగాల నుంచి తొలగించడం కాఇర్మక సంఘంలో ఉండకుండా చేయడం తప్ప ఈ యాజమాన్యం కార్మికులకు చేసింది ఏమీ లేదు భారతదేశంలో పేరుగాంచిన సింగరేణిలో లాభాల్లో ఉన్న సింగరేణి మరి సోలార్ ప్లాంట్లో వెట్టి చాకిరి అమలు చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా డైరెక్టర్ స్థాయి అధికారులు దీని మీద దృష్టి పెట్టి కింద ఉన్నటువంటి బాధ్యతగల అధికారులపై ఒత్తిడి తేవాలని ఇందులో పనిచేస్తున్న కార్మికులకు చట్టాలు అమలు న్యాయం జరిగే విధంగా చూడాలని లేదంటే సింగరేణి వ్యాప్తంగా సోలార్‌లో పనిచేస్తున్నటువంటి కార్మికుల యొక్క సమస్యల పట్ల సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఉద్యమ ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని సింగరేణి యాజమాన్యాన్ని బిహెచ్ఎల్ యాజమాన్యాన్ని హెచ్చరించడం జరుగుతున్నది.సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న,



# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

## నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## ఏసీపీ ఏడ్ల మహేష్

సుల్తానాబాద్ జూలై10 మనం న్యూస్: సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ పూర్ గ్రామంలో సోమవారం ఏసీపీ ఏడ్ల మహేష్ ఆధ్వర్యం లో సీఐ జగదీష్ ఎస్ఐ విజేందర్ 20 మంది పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. సరైన పత్రాలు లేని 28 బైకులు మరియు ఒక ఆటోని సిజ్ చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ జగదీష్, ఎస్ఐ విజేందర్, వినిత, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 12న పాఠశాలల బందు విజయవంతం చేయండి

## వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు



పెద్దపల్లి,జూలై 10 (మనం ప్రతినిధి) ః రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు,ఇంటర్ కళాశాలల బంధ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్,ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు ఉపసంఘం,తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవరిసున్నట్లుగా ఉందన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నె లరోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదు. కొన్న టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదని,చదువులు చెప్పే టీచర్లు లేరని,పారిశుద్ధ్య కార్మికులు లేరని,అనేక సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారంభమైన నిర్ధిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నాలుగేళ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ రూ.5,177 కోట్లు పెండింగులో ఉన్నాయన్న వారు వాటిని కనీసం విడుదల చేయడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్,లెక్చరర్స్ ఖాళీలు ఉన్నా,వాటిని భర్తీ చేయడం లేదని,కనీసం ఒక్క డిఎస్సీ ఇప్పటివరకు వేయలేదని దుయ్యబట్టారు. జిల్లా వ్యాప్తంగా జరిగే బందును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్,నాయకులు లిటిల్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.